

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 91 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 02, మార్చి 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# విద్యా.. వ్యాపారం!



ప్రైవేటు విద్యా వ్యాపారాల్లో రాటు తేలుతున్న ప్రభుత్వాలు

ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యా కమిషన్ నివేదికలో ఉన్న ఆంక్షలు ఏమిటి

గురుకులాల విద్యలు ఎందుకు మూగబోతున్నాయి

అద్దె భవనాలతో పొద్దు గడుపుతున్న ప్రభుత్వ విద్య

విద్యా దోపిడీకి మరిగిన సార్లు అందరూ దొరలైపోతున్నారు

అవినీతిపరులదే రాజ్యం అక్రమార్కులదే సామ్రాజ్యం

విశ్వవిద్యాలయాల్లో నిధులన్నీ మాయమైపోతున్నాయి

మూసి వేయబడుతున్న విద్యాసంస్థలను ఎందుకు తెరుస్తున్నారు

ప్రభుత్వ పైరవీలతో విద్యా దోపిడీకి హద్దులు లేవు : డాక్టర్ బరిగెల శివ


## వేగంగా పెరుగుతున్న విద్యా వ్యాపారాలు




**హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :**

విద్యా విధానంలో మార్పులు సంభవించేది ఎప్పుడు అంటూ డాక్టర్ బరిగెల శివ సూటిగా అడిగారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన విద్యా కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు పర్యటించి ప్రైమరీ విద్య విధానం నుండి ఉన్నత విద్యా విధానాల వరకు సమాచారాలను సేకరించి 354 పేజీలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని తెలిపారు.భవిష్యత్తులో విద్యా విధానం ఏ విధంగా ఉండాలో నియామకాలు ఏ విధంగా చేపట్టాలో ఉద్యోగులపై


- మిగతా 2లో..


డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఖమేనీ హత్య...

## హైదరాబాదులో నల్ల దుస్తులు ధరించి రోడ్డెక్కిన షియా ముస్లింలు

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యపై హైదరాబాద్‌లో నిరసనలు

అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ భారీ ర్యాలీ

ఖమేనీ మృతికి సంతాపంగా ఇరాన్ కాన్సులేట్ వద్ద జెండా అవనతం

ముందస్తు జాగ్రత్తగా పాతబస్తీలో పోలీసుల భారీ బందోబస్తు




4


# హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్

వందల సంఖ్యలో దొరికిపోయారు!

వారాంతపు స్పెషల్ డ్రైవ్‌లో 787 మంది మందుబాబులు పట్టివేత

హైదరాబాద్ లిమిట్స్‌లో 506, సైబరాబాద్‌లో 281 కేసులు నమోదు

పట్టుబడిన వారిలో అత్యధికంగా బైక్ రైడర్లే ఉన్నట్టు వెల్లడి

ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత కింద పదేళ్ల జైలు




4


# ఆ 5 గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయండి


4


చంద్రబాబుకు సీపీఐ నారాయణ విజ్ఞప్తి

భద్రాద్రి ఆలయానికి కనీస సౌకర్యాలు లేవని వ్యాఖ్య

సామరస్యంగా సమస్యను ముగించాలని సూచన

# దేశవ్యాప్తంగా ఆలయాల్లో విజయ్ దేవరకొండ, రష్మిక అన్నదానాలు

హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో స్వీట్లు పంచేందుకు ప్రత్యేక ట్రక్కులు

రణబలి సినిమా నుంచి ఏందయ్యా సామి పెళ్లి పాట గ్లింప్స్ విడుదల

గీత గోవిందం, డియర్ కామ్రేడ్ తర్వాత జంటగా నటిస్తున్న సినిమా రణబలి


2






# దేశవ్యాప్తంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

ప్రారంభించిన ప్రధాని మోదీ

**(రాజస్థాన్ జై భీమ్ న్యూస్)**

ఇవాళ దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ని కట్టిడిచేసే వ్యాక్సినేషన్ (హెచ్‌పీవీ వాక్సినేషన్) కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో నగరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా దేశమంతటా 14 సంవత్సరాల లోపు వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఉచితంగా ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, స్కూళ్లలో ఈ టీకాలు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని కేంద్రం తెలిపింది.

జై భీమ్ POWER OF PEOPLE

# మడికొండలో నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డీజీపీ





**మడికొండ, 1 మార్చ్ 2026(జై భీమ్ న్యూస్)**


వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, అధికారిక వాహనాల నిర్వహణలో సౌలభ్యం, మరియు అత్యవసర పరిస్థితుల్లో ఇంధన లభ్యతను నిరంతరం కొనసాగించడం లక్ష్యంగా ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేక విభాగాలకు చెందిన వాహనాల ఇంధన అవసరాలను ఈ కేంద్రం ద్వారా సకాలంలో తీర్చనున్నట్లు పేర్కొన్నారు. ఈ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో నిర్మించారు. ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయపాలన, నాణ్యత ప్రమాణాలు, మరియు సమర్థవంతమైన నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ విభాగం వాహనాల వేగవంతమైన సంచారానికి ఇది దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సన్ ప్రీత్ సింగ్ (వరంగల్ పోలీస్ కమిషనర్), సెంట్రల్ జోన్ డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, ఏఎస్పీ శుభం, అదనపు ఏసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎంటీ ఏసీపీ అంతయ్య, సురేంద్ర, ఇండియన్ ఆయిల్ తేరితోరియల్ ఇంచార్జ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ నూతన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

# ప్రజాస్వామ్య అంశంపై పోటీ పరీక్ష

**కేయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహిస్తున్న పోటీ పరీక్ష కార్యక్రమం.**
**నేడే కామర్స్ కమర్స్ కళాశాల సెమినార్లలో పోటీ పరీక్ష.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో," మై" భారత్ సహకారంతో "వికసిత భారత్ యూత్ పార్లమెంట్ (విబి వైపి ) 2026 – – హనుమకొండ జిల్లా స్థాయి పోటీలు" నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ, కన్వీనర్ లు డాక్టర్ డి. శైలజ, డాక్టర్ ఎన్. సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. "ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై ఈ పోటీలు మార్చి 2న కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని కామర్స్ కాలేజీ సెమినార్ హాల్ లో నిర్వహించబడనున్నాయి. సెప్టెంబర్ 1, 2025 నాటికి 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు అధికారిక "మై భారత్" పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర జిల్లాల విద్యార్థులు కూడా తమ సంబంధిత కళాశాలల నుండి జారీ చేసిన చెల్లుబాటు అయ్యే బోనోఫైడ్ సర్టిఫికేట్ సమర్పించి పాల్గొనవచ్చు. నమోదు చేసుకున్న విద్యార్థులు మార్చి 2న ఉదయం 9.00 గంటలకు కామర్స్ కాలేజీ సెమినార్ హాల్ లో నేరుగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (కో ఎడ్యుకేషన్) నిర్వహించగా, భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ "మై భారత్" ఆధ్వర్యంలో ప్రాయోజకత్వం అందిస్తోంది.



KU COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY

MINISTRY OF YOUTH AFFAIR AND SPORTS

INVITATION

We cordially invite you to grace Inaugural Ceremony of

VIKSIT BHARATH YOUTH PARLIAMENT

VBYP-2026

DISTRICT LEVEL COMPETITIONS-HANUMAKONDA

Chief Guest
Prof. K. Pratap Reddy
Vice-Chancellor, Kakatiya University

Distinguished Guest
Prof. V. Ramchandram
Registrar, KU

Guests of Honour
Prof. E. Narayana — NSS Coordinator, KU
Ch. Anvesh — Deputy Director, MyBharat, Warangal
Prof. M. Estari — Dean of Student Affairs
Prof. M. Sadanandam — Dean Faculty of Engineering

Jury Panel
Dr. Vijaya Chandra Tenneti — Prof. of law (Rtd.) KU
Sri. Akavaram Srinivas Kumar — Deputy Director, Dist. Treasury Office, Hanamkonda
Sri. Khaja Masioddin — Director, Jan Shikshan Sansthan (JSS), Warangal
Dr. Akulapelly Madhu — National Youth Awardee
Jadhav Sreeja — Youth Icon


President
Prof. N. Ramana
Principal, KUCE&T

Convenors
Dr. D. Sailaja
Dr. M. Soujanya

Date: 02nd March, 2026
Time: 9:00 AM
VENUE: Seminar Hall, University College of Commerce and Business Management, Kakatiya University Campus Hanumakonda

# విద్యా.. వ్యాపారం..

మొదటి పేజీ తరువాయి




ఆంక్షలు ఏ విధంగా ఉండాలో చాలా స్పష్టంగా నివేదికలో వివరించినట్లు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి విశ్రాంత ఐఏఎస్ తెలిపారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా విధానం ఎంతటి దయనీయమైన స్థితికి దిగజారిపోయిందో రాష్ట్ర ప్రభుత్వ తీరును పరిశీలిస్తుంటే స్పష్టంగా తెలిసిపోతుంది అన్నారు.ఒకవైపు వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి అంగీకారం తెలుపుతూ విలాసవంతమైన పాఠశాలల నిర్మాణాలకు ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు క్యాబినెట్ ఆమోదం తెలపడం జరిగిపోగా నేటికీ ఎక్కడ పాఠశాలల నిర్మాణాలు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు.ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ ,కళాశాలల విద్యా ప్రభావం పై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని దానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లెక్కలేనని ప్రైవేట్ ఇంటర్ కళాశాలలో పెరిగిపోతుండగా డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆప్ విధానాన్ని పాటిస్తూ ప్రభుత్వ కళాశాలలను నీరుగారుస్తున్నారని దానివల్ల రైల్వే డిగ్రీ కాలేజీల ఆధిపత్యం పూర్తిగా పెరిగిపోతూ విద్యార్థులు ఫీజులు చెల్లించుకోలేక మార్గమధ్యలోనే చదువులను నిలుపుదల చేసుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.సాంకేతిక కోర్సుల విద్యా విధానానికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఫార్మసీ కళాశాలలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేట్ ఐసెట్ కోర్సులకు సంబంధించిన కళాశాలలో లెక్కలేనన్ని విద్యాసంస్థలు పెరిగిపోతున్నాయని ఏ విశ్వవిద్యాలయంలో చూసిన ప్రైవేటు విద్యాసంస్థల హావ కొట్టోచ్చినట్టుగా కనిపిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాసంస్థలు మూసి వేయబడుతుండగా ప్రైవేటు యూనివర్సిటీలలో పేదవాళ్లు చదువుకునే ఆస్కారమే లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సంచలనం లేపిన బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో పలు అక్రమాలకు దారి తీసిందని ఏ విశ్వవిద్యాలయంలో చూసిన ఏ విద్యాసంస్థలో చూసిన పాఠాలు బోధించే అధ్యాపకులు కంటికి కనిపించడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున రావడంతో దానిని మార్పిడి చేస్తూ.ప్రస్తుతం విద్యా విధానంలో ఎఫ్ఆర్సి విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ అది అంతంత మాత్రమే ఫలితాలను ఇస్తుందన్న సంగతి పచ్చినిజం అన్నారు.పాలన అధికారులకు అధికారంలో కొనసాగుతున్న వ్యక్తులకు ఎఫ్ఆర్సి వర్తింపజేయకపోవడం అధికారులు ఆగడాలకు హద్దులు లేకుండా ప్రభుత్వం సహకారం అందిస్తున్నట్లుగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రైవేట్ యూనివర్సిటీల అనుమతులు పెరిగిపోయాయని గత ప్రభుత్వం ఏడు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు మంజూరు చేయగా ప్రస్తుత ప్రభుత్వం వాటికి మించి అనుమతులను మంజూరు చేసిందని గుర్తు చేశారు.అద్దె భవనాలలో విద్యను కొనసాగిస్తున్న గురుకులాలు డిగ్రీ కోర్సులు ఇంటర్ కోర్సులు ఉన్నత విద్యాలయం సంబంధించిన సబ్ క్యాంపస్లు నాణ్యమైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమవుతుండగా ఉన్నపాటుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ అధికారిక విద్యా కార్యక్రమాలతో పాటు ఇతర పరిపాలన అంశాల మీద కొనసాగుతున్న ప్రభుత్వ యంత్రాంగాలకు సంబంధించిన పరిపాలనలకు చెందిన భవనాలను ఖాళీ చేసి ప్రభుత్వ అధికారిక భవనాలలోనికి మార్చుకొండంటూ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేయగా ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ పరిపాలనలన్నీ ప్రభుత్వ యంత్రాంగాలకు చెందిన భవనాల్లోనికి మార్చుకుంటూ సర్ది చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల బి.ఎడ్ కళాశాలకు చెందిన భవనాలు ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు చెందిన భవనాలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన భవనాలు,ఫార్మసీ బిఎడ్ ఎంబీఏ ఎంసీఏ కోర్సులకు చెందిన భవనాలు లేకపోయినప్పటికీ కళాశాలల పేర్ల మీద కోర్సులు నడుస్తూ ఆయా యూనివర్సిటీస్ నుండి కొన్ని కళాశాలలో పేర్ల మీదుగా 'ధృపత్రాలు విడుదల చేయబడుతుండడం ఎంతటి నేరమో ప్రభుత్వము, విద్యాశాఖ మంత్రి గమనించకపోవడం గణనీయమైన విడ్డూరమన్నారు.2023 నుండి నేటి వరకు విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల పైనే భారం పెట్టి ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్మును నేరుగా విద్యార్థులకే చెల్లిస్తామంటూ విద్యార్థులు కట్టాల్సిన ఫీజులు వాళ్ళనే కట్టుకోమని హుకుం జారీ చేయడం ప్రభుత్వానికి పేద విద్యార్థులపై పేద విద్యార్థుల విద్యాభివృద్ధిపై ఏమాత్రం కనికరం లేదనేది స్పష్టంగా తేలిపోతుందన్నారు.రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో పెద్ద ఎత్తున ముడుపుల వ్యాపారాలు జరిగాయని ప్రభుత్వంపై ఎన్నో విమర్శలు వచ్చాయన్నారు.ఈడబ్ల్యూఎస్ కోటాకు చెందిన సీట్లలో పలురకాల అవకతవకలు జరిగాయని దానివల్ల డాక్టర్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.ఒకవైపు ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యార్థులు లక్షల సంఖ్యల్లో పెరిగిపోతూ నిరుద్యోగాన్ని అనుభవిస్తూ ఉంటుండగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ కోర్సులు మూసివేయబడుతూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పెరిగిపోతున్నాయని మొత్తం మీదుగా ప్రభుత్వ విద్యను ప్రైవేట్ పరం చేయడం కోసం ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ నివేదిక వల్ల ప్రభుత్వం తీసుకుపోయే విద్యాపరమైన అభివృద్ధి చర్యలు ఏమోగానీ అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు మాత్రం అగమ్య గోచరంగా మారిపోయాయని ఆరు నెలలకు ఒకసారి జీతాలు తీసుకుంటూ జీవితాలు చాలించాల్సిన పరిస్థితికి పార్ట్ టైం అధ్యాపకుల జీవన విధానం పడిపోయిందన్నారు.వందల సంఖ్యలో మూసివేయబడుతున్న గురుకులాల పరిస్థితి ఎవరికి అంతుచిక్కడం లేదని గురుకులాల విద్య అంటేనే ప్రభుత్వానికి గిట్టడం లేదన్నారు.రెగ్యులర్ విద్యాశాఖ మంత్రి ఒకవైపు షాడో మంత్రులు మరోవైపు విద్యావ్యవస్థను కుల్లబొడుస్తున్నట్లుగా అన్ని రకాల విద్యాభివృద్ధికి నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తూ విద్యా వ్యవస్థను నీరుగారుస్తున్నారని తీవ్రంగా దుయ్యపడ్డారు.కొన్ని విశ్వవిద్యాలయాలలో నైతే అధికారుల అవినీతి ముదురుతనం పెట్రేగిపోతుందని ఎంత ఎక్కువ అవినీతికి పాల్పడితే అన్ని అధికార పదవులు లభిస్తున్నాయని ఎద్దేవ చేశారు.విశ్వవిద్యాలయాల్లో నైతే కొంతమంది కీచక పర్వకులు ల్యాబ్ లనే వ్యసనాల కోసం వాడుకుంటున్నారని ఆయా విశ్వవిద్యాలయాలలో ఆచార్యుల వ్యభిచార అక్రమాలు బట్టబయలై కూర్చుంటున్నయని తీవ్రంగా విమర్శించారు."జంతు" వుల కన్నా హీనంగా ప్రవర్తించే కీచకులు ప్రతి విశ్వవిద్యాలయంలో పెరిగిపోతున్నారని వాళ్లంతా స్నేహపూర్వక గ్రూపులుగా చలామణి అవుతూ విశ్వవిద్యాలయాల నాశనాల్లో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తున్నప్పటికిని విశ్వవిద్యాలయాల అధికారులు వాళ్లనే మెచ్చుకొని మెడల మీద వేసుకుంటూ పరిపాలనలు కొనసాగిస్తున్నారని దాన్నిబట్టి చూస్తుండగా అధికారుల ముదురుతనం అంచనాలు లేకుండా పెరిగిపోతుందన్నారు.రాష్ట్ర విద్యా కమిషన్ నివేదిక ఇవ్వకముందే ఇంచుమించు తెలంగాణ రాష్ట్రంలో విద్యా విధానం పూర్తిగా కుంటుపడిందని అయినప్పటికీ ప్రభుత్వం విద్యా విధానాల్లో మార్పులు తీసుకొస్తామంటూ అభివృద్ధి చేస్తామంటూ ప్రతిరోజు పలు సందర్భాల్లో తెలుపుతూనే ఉందన్నారు.విద్యాపరమైన సమీక్ష సమావేశాలు జరుగుతున్న ప్రతిసారి విద్యాభివృద్ధికి కేటాయించాల్సిన నిధుల పట్ల చర్చలు జరుగుతున్నప్పటికిని ప్రభుత్వం పైసల కేటాయింపులో పనికట్టుకుని వేధిస్తుందని అన్ని విశ్వవిద్యాలయాల ఆర్థికపరమైన స్థితిగతులు కండ్లకు అద్దినట్లు తెలియజేస్తున్నాయన్నారు.అధికారిక హోదాను అడ్డం పెట్టుకొని విద్యార్థులను వేధించే సార్లు ఉన్నంతకాలం అవినీతిపరుల హావా కొనసాగుతూ అక్రమార్కులు అందరూ ఏకమై ప్రభుత్వాన్ని బోల్తా కొట్టిస్తూ పైసల సంపాదనలో మునిగి తేలుతున్నారని చివరకు విద్యను వ్యాపారంగా మలుచుకునే అత్యంత దుర్మార్గమైన వ్యవస్థలోనికి నెట్టివేస్తున్నారని దానంతటిని ప్రభుత్వం అభివృద్ధి లాగా భావిస్తుండడం బహుళ ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు.ప్రతి విశ్వవిద్యాలయంలో అవినీతికి పాల్పడిన అధికారులను శాశ్వతంగా ఉద్యోగంలోకి కెళ్లి తొలగిస్తే తప్ప ప్రభుత్వ ఉన్నత విద్య బాగుపడే పరిస్థితిలు కనిపించడం లేదన్నారు.రాష్ట్ర విద్యా కమిషన్ అవినీతి అక్రమార్కులపై కఠినమైన చర్యల నిమిత్తం తమ నివేదికలో ఏ విధమైన ఆంక్షలతో కూడిన సమాచారాన్ని చేకూర్చారో లేదో తెలియదు గాని అవినీతికి పాల్పడ్డ అధికారులను గాని అక్రమాలు కొనసాగిస్తున్న అధికారులను గాని విశ్వవిద్యాలయాల నుండి బయటికి వెళ్లగొడితే తప్ప రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలకు పూర్వం ఆనవాళ్లు ఏర్పడే ఆస్కారాలు కనిపించడం లేదన్నారు.ఓవైపు ప్రైవేట్ విద్య ప్రభుత్వ విద్యపై పనిగట్టుకుని యుద్ధం చేస్తుండగా ప్రైవేట్ విద్యా దాడికి తట్టుకోలేక ప్రభుత్వ విద్య విలవిలలాడుతుందని దానివల్ల పేద విద్యార్థులు విలువైన సమయాన్ని విలువైన చదువును విలువైన జీవితాన్ని కోల్పోతున్నారన్నారు.విద్యను వ్యాపారం చేయడం వల్ల విద్యాసంస్థలకు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి ఎంత పెద్ద మేలు జరుగుతుందో తెలియదు గానీ అధికారిక హోదాలోజరుగుతున్న విద్యా వ్యాపారాల వల్ల పేద విద్యార్థులు మాత్రం తమ జీవితాలను చాలించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.

# దేశవ్యాప్తంగా ఆలయాల్లో విజయ్ దేవరకొండ, రష్మిక అన్నదానాలు

**విజయ్, రష్మికల పెళ్లి కానుకగా దేశవ్యాప్తంగా ఆలయాల్లో అన్నదానం**
**హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో స్వీట్లు పంచేందుకు ప్రత్యేక ట్రక్కులు**
**భారతీయ సంప్రదాయం ప్రకారం భోజనం, మిఠాయిలతో సెలబ్రేషన్స్**
**రణబలి సినిమా నుంచి ఏందయ్యా సామి పెళ్లి పాట గ్లింప్స్ విడుదల**
**గీత గోవిందం, డియర్ కామ్రేడ్ తర్వాత జంటగా నటిస్తున్న సినిమా రణబలి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



టాలీవుడ్ నూతన దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తమ పెళ్లి వేడుకలను అభిమానులతో కలిసి జరుపుకునేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. తమ జీవితంలోని ఈ కొత్త ప్రయాణాన్ని పురస్కరించుకుని, మార్చి 1న (ఆదివారం) దేశవ్యాప్తంగా పలు ఆలయాల్లో అన్నదానం చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే, దేశంలోని వివిధ నగరాలకు ట్రక్కుల నిండా స్వీట్లను పంపుతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్న విజయ్, రష్మిక.. "మీరందరూ ఎప్పుడూ మా ప్రయాణంలో, మా ప్రేమలో భాగమే. మన దేశంలో ఏ శుభకార్యమైనా భోజనం, మిఠాయిలతోనే జరుపుకుంటాం. అందుకే ఈ ఆనంద సమయంలో మీ అందరి ఆశీర్వాదాలు కోరుతూ స్వీట్లు పంచుతున్నాం" అని పేర్కొన్నారు. హైదరాబాద్, మహబూబ్ నగర్, కరీంనగర్, వైజాగ్, విజయవాడ, పుట్టపర్తితో పాటు ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఈ స్వీట్ల పంపిణీ జరగనుంది. మరోవైపు, వీరి వివాహాన్ని పురస్కరించుకుని వీరిద్దరూ జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబలి' నుంచి 'ఏందయ్యా సామి' అనే పెళ్లి పాట గ్లింప్స్‌ను చిత్రబృందం శనివారం విడుదల చేసింది. 1850ల నాటి వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజయ్ 'రణబలి' పాత్రలో, రష్మిక ఆయన భార్య 'జాయమ్మ'గా కనిపించనున్నారు. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) ఇందులో విలన్ సర్ థియోడర్ హెక్టర్‌గా నటిస్తున్నారు. గీత గోవిందం, డియర్ కామ్రేడ్ తర్వాత, పెళ్లి చేసుకున్న అనంతరం వీరిద్దరూ జంటగా వెండితెరపై కనిపించబోయే మొదటి సినిమా ఇదే కావడం విశేషం.

# ఘనంగా "భారతమాత పూజ మరియు మహాదేవపుర ఉత్సవం"







**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరంలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో భక్తి మరియు సాంస్కృతిక వైభవం కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావలి మరియు ఎమ్మెల్యే శ్రీమతి మంజుల అరవింద్ లింబావలి నేతృత్వంలో చాలా ఘనంగా "భారతమాత పూజ మరియు మహాదేవపుర ఉత్సవం" కార్యక్రమం నియోజకవర్గంలోని కాటంనల్లూరు గేట్ సమీపంలో గల ఎస్డిపి ప్యాలెస్ ప్రాంతంలో భారత మాత చిత్రపటానికి దీపం వెలిగించి, పూలమాలలు వేసి నివాళులర్పించడం ద్వారా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత 16 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. ఈ ఉత్సవం నియోజకవర్గ సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలోని ప్రతి మూల నుండి వచ్చిన కళాకారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మహాదేవపుర రత్న 2026 అవార్డు: రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో గణనీయమైన విజయాలు సాధించిన ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శారీరక దృఢత్వ ప్రదర్శన జరిగింది, ఇక్కడ పది మందికి పైగా యువకులు తమ బలమైన శారీరక దృఢత్వాన్ని ప్రదర్శించారు. మరియు అదే సమయంలో, అరవింద్ లింబావాలి 59వ పుట్టినరోజు సందర్భంగా ఆర్ డబ్ల్యూ ఎ నిర్వహించిన టి10 పురుష మరియు మహిళా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలైన జట్లకు బహుమతులు పంపిణీ చేసి సత్కరించారు. మన భూమి సంస్కృతిని అభివృద్ధి చేయడానికి మరియు సంరక్షించడానికి ప్రతి పనిని కలిసి చేయాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడమే మా ఉద్దేశ్యం అని అరవింద్ లింబావలి తెలిపారు. అదేవిధంగా శనివారం రోజు నిర్వహించిన కార్యక్రమంలో డజన్ల కొద్దీ జానపద బృందాలు, నృత్య బృందాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాయి, ఇది వేలాది మంది ప్రేక్షకులను ఆనందపరిచింది. అదే సమయంలో, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధించి, రాష్ట్రానికి మరియు దేశానికి కీర్తిని తెచ్చిన మన మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సాధకులను గుర్తించి సత్కరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బెంగళూరు నగర కార్యనిర్వాహకుడు శ్రీ కరుణాకర్ రాయ్, ఎంపీ శ్రీ పి.సి. మోహన్, అర్బన్ మండల అధ్యక్షుడు శ్రీ శ్రీధర్ రెడ్డి, గ్రామీణ మండల అధ్యక్షుడు శ్రీ హెచ్.ఎస్. పిల్లప్ప, ఎల్.రాజేష్ , ప్రధాన కార్యదర్శులు, నాయకులు మరియు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన..

**పూర్తి షెడ్యూల్ ఇదే..**

**జై భీమ్ న్యూస్ వికారాబాద్ జిల్లా:**

తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రేపు (సోమవారం) రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 09:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 05:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.

**కీలక చర్చలు..**

రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది.

**మాజీ మావోయిస్ట్ నేతలతో భేటీ..**

రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.



**వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..**

రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

# పునరుద్ధరించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించిన డీజీపీ

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ జై భీమ్ న్యూస్**





వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సాయంత్రం హన్మకొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిజిపి వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిజిపి అనంతరం పునరుద్ధరించిన ఆధునిక సదుపాయాలతో రూపొందించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించారు. పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగుపరచే దిశగా ఈ అతిథి గృహం పునర్నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో రూపొందించిన ఈ అతిథి గృహం భవిష్యత్‌లో శాఖకు మరింత ఉపయోగకరంగా ఉండనుందని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీ లు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్, తో పాటు ఏసీపీలు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు జోహార్

**దోమ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు**




**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో, వారికి ఘనమైన నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల సంతరణ దినోత్సవ సందర్భంగా, మాదిగ అమరవీరులు మూడు దశబ్దళ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో అనేక ఉద్యమా ఘటనలలో , వీరోత్తమైన ప్రాణాలను పోషించి ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కోసం మాదిగ ఉప కులాల భవిష్యత్తు కోసం ఆలుపెరగని పోరాటం చేసి, తమ విలువైన ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ కన్నీటి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆరు బందెయ్య మాదిగ, ఉపాధ్యక్షులు, బొంపల్లి వెంకటేష్ మాదిగ, విక్కీ రాములు మాదిగ, దోర్నాలపల్లి శ్రీనివాస్ మాదిగ, ఐనాపూర్ లక్ష్మణ్ మాదిగ, నర్సింలు మాదిగ, రాము మాదిగ, డప్పు రమేష్ మాదిగ, కిష్టాపురం కుమార్ మాదిగ, డప్పు వెంకటయ్య మాదిగ, డప్పు శేఖర్ మాదిగ, వెంకటయ్య మాదిగ., కిష్టయ్య మాదిగ, దోమ విజయ్ మాదిగ, రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మేనకా గురుస్వామి రాజ్యసభకు ఎల్జీబీటీ కమ్యూనిటీ వ్యక్తి



**(ఢిల్లీ జై భీమ్ న్యూస్)**

రాజ్యసభలో తొలిసారి (ఎల్జీబీటీ) కమ్యూనిటీకి చెందిన ఓ వ్యక్తి అడుగుపెట్టబోతున్నారు. మేనకా గురుస్వామి సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా ఉన్నారు. 2018లో స్వలింగ బంధాల గురించి సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఆ బంధాలను నేరంగా చెప్పే ఐపీసీ సెక్షన్ 377ను కొట్టివేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఈ తీర్పు ఇవ్వడంలో మేనకా గురుస్వామి కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు ఆమె రాజ్యసభకు ఎన్నికైతే.. పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించే తొలి ఎల్‌జీబీటీక్యూ ఎంపీగా రికార్డు సృష్టించనున్నారు. దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో అయిదు స్థానాలు ఖాళీ అవుతుండగా.. అందులో నాలుగు తృణమూల్ (టీఎంసీ ) ఖాతాలోకి వెళ్లే అవకాశం ఉంది. ఈ క్రమంలో టీఎంసీ.. రాష్ట్ర మంత్రి బాబుల్ సుప్రియో, బెంగాల్ మాజీ డీజీపీ రాజీవ్‌కుమార్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి, నటి కోయల్ మల్లిక్‌లను తన అభ్యర్థులుగా ప్రకటించింది.

# వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**బొచ్చు తిరుపతి మాదిగ (ఎంస్ఫ్)తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**(కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్)**

ఈరోజు కాకతీయ యూనివర్సిటి మెయిన్ లైబ్రరీ వద్ద (ఎం స్ ఫ్ )కాకతీయ యూనివర్సిటీ నేత నవీన్ మాదిగ అధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవన్ని జరుపుకొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా (ఎం స్ ఫ్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ గారు మాట్లాడుతూ " మాదిగ అమరుల త్యాగాలను జాతి ఎన్నడూ మర్చిపపోదు అని, వర్గీకరణ చట్టాన్ని సాధించి వారికి ఘన నివాళులు అర్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. (ఎం ర్ పి స్ )ఉద్యమాన్ని బలోపేతం చెయ్యాల్సిన బాధ్యత మాదిగ విద్యార్థుల మీద ఉందని గుర్తు చేశారు. మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వాన్ని బలపరుచుకొని ప్రజాస్వామిక పోరాటాలు చేసి పేద ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునివ్వడం జరిగింది. అలాగే భవిష్యత్తులో (ఎం ర్ పి స్) స్వతంత్ర రాజకీయాలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ న్యాయం, సామాజిక న్యాయం చేస్తుందని తెలపడం జరిగింది. అలాగే జాతి కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల కోసం మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశంలో(ఎం స్ ఫ్)కేయు నేతలు అర్జున్ మాదిగ తిలక్ మాదిగ కర్ణాకర్ మాదిగ క్రాంతి కుమార్ మాదిగ దినేష్ మాదిగ రాజు మాదిగ కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సంక్లిష్ట శ్వాసకోశ పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశను అందిస్తోంది

**పల్మోనాలజి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ విశ్వేశ్వరన్**





**(హన్మకొండ జై భీమ్ న్యూస్)**

సంక్లిష్ట శ్వాసకోశ పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశను అందిస్తోంది ఇంటర్వెన్షనల్ పల్మోనాలజి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ విశ్వేశ్వరన్అన్నారు. ఆదివారం హన్మకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ విశ్వేశ్వరన్ మాట్లాడుతూ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్, అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, ఎకమో ఊపిరితిత్తుల మార్పిడి సేవలతో సమగ్ర ఊపిరితిత్తుల సంరక్షణను కొనసాగిస్తోంది.సంక్లిష్ట శ్వాసకోశ పరిస్థితులతో బాధపడుత ఆసుపత్రి క్రమం తప్పకుండా ఎండోబ్రోన్చియల్ అల్ట్రాసౌండ్ వంటి అత్యాధునిక విధానాలను నిర్వహిస్తుంది.ఊపిరితిత్తుల మార్పిడి రాకతో, మేము పరిస్థితులను ముందుగానే నిర్ధారించగలుగుతున్నాము, ప్రధాన శస్త్రచికిత్సలను నివారించగలుగుతున్నాము ముఖ్యంగా, గతంలో చాలా పరిమిత చికిత్సా ఎంపికలు ఉన్న ప్రాణాలను కాపాడగలుగుతున్నాము. క్లిష్టమైన ఊపిరితిత్తుల పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు సకాలంలో, సరసమైన సమగ్రమైన సంరక్షణ లభించేలా చూడటం మా లక్ష్యం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్, మేనేజర్ సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కొత్త పెళ్లికూతురు రష్మికకు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అర్ధాంగి

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నటి రష్మిక**
**తమ వివాహ రిసెప్షన్ కు రావాలని ఆహ్వానం**
**సీఎం అర్ధాంగి గీత, వారి కుమార్తె నైమిషతో సరదాగా గడిపిన వైనం**
**రేవంత్ ఫ్యామిలీతో గడపడం చాలా సంతోషంగా ఉందన్న బ్యూటీ**
**ఆ గిఫ్ట్‌ను స్పెషల్ అకేషన్‌లోనే ధరిస్తానని రష్మిక ప్రామిస్**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కొత్త పెళ్లికూతురు రష్మిక మందన్న తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు వేసిన రష్మిక, సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎం కుటుంబ సభ్యులతో ఆమె కాసేపు ఆప్యాయంగా గడిపారు. తమ వివాహ రిసెప్షన్ కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన అర్ధాంగి గీత, ఆయన కుమార్తె నైమిషలను కలవడం చాలా సంతోషంగా ఉందని రష్మిక పేర్కొన్నారు. వారితో గడిపిన సమయం, జరిపిన సంభాషణలు చాలా మధురంగా సాగాయని తెలిపారు. ఈ కలయికలో సీఎం అర్ధాంగి గీత, రష్మికకు ఒక ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఆ గిఫ్ట్ పట్ల మురిసిపోయిన రష్మిక, ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "గీత గారు ఇచ్చిన బహుమతి చాలా అందంగా ఉంది. దీన్ని నేను కచ్చితంగా ఏదైనా అత్యంత ప్రత్యేకమైన సందర్భంలో ధరిస్తాను" అని రష్మిక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబంతో రష్మిక దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్ దేవరకొండను పెళ్లాడిన తర్వాత రష్మిక సీఎం కుటుంబాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రైవేటు స్థలాన్ని కబ్జా చేయడానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని వాడుకోవడం సిగ్గుచేటు





**(మహబూబాబాద్ జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కాట్రపల్లి గ్రామంలో ఉన్న ప్రైవేటు స్థలాన్ని ఆక్రమించుకోవడానికి కొంతమంది వ్యక్తులు అంబేద్కర్ గారిని అడ్డుపెట్టుకొని ఎకరం స్థలాన్ని కబ్జా చేయడం జరిగింది. రాత్రికి రాత్రే అంబేద్కర్ విగ్రహాన్ని దొర్లించుకుంటూ, అవమానకరంగా తీసుకొని వచ్చి, మోకాళ్ళ లోతు వరకు పూడ్చి.. ప్రైవేటు స్థలంలో పెట్టడం జరిగింది. ఈ విషయానికి సంబంధించి.. సదరు స్థలానికి సంబంధించిన కాకతీయ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఈరోజు కంప్లైంట్ సైతం ఇవ్వడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాతకు జరిగిన ఈ అవమానాన్ని ఖండిస్తూ రేపు కలెక్టరేట్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాయని తెలియజేయడం జరిగింది. ప్రైవేటు స్థలాన్ని ఆక్రమించడానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారిని అవమానకరంగా తీసుకువచ్చి మోకాళ్ల లోతు వరకు పాతిపెట్టిన వ్యక్తులపై వెంటనే రాజ్యాంగపరమైన చర్యలు తీసుకొని, అంబేద్కర్ గారికి జరిగిన ఈ అవమానాన్ని ఖండిస్తూ.. శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కాకతీయ యూత్ వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్

**వందల సంఖ్యలో దొరికిపోయారు!**
**వారాంతపు స్పెషల్ డ్రైవ్‌లో 787 మంది మందుబాబులు పట్టివేత**
**హైదరాబాద్ లిమిట్స్‌లో 506, సైబరాబాద్‌లో 281 కేసులు నమోదు**
**పట్టుబడిన వారిలో అత్యధికంగా బైక్ రైడర్లే ఉన్నట్టు వెల్లడి**
**ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత కింద పదేళ్ల జైలు**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రోడ్డు భద్రతే లక్ష్యంగా హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. ఫిబ్రవరి 27, 28 తేదీల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మొత్తం 787 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 506 మంది పట్టుబడగా.. ఇందులో అత్యధికంగా 401 మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం. అలాగే 47 మంది ఆటో డ్రైవర్లు, 57 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ దొరికిపోయారు. వీరిలో బ్లడ్ ఆల్కహాల్ గాఢత (బీఏసీ) స్థాయి 300 పాయింట్లు దాటిన వారు కూడా 10 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మరోవైపు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 281 మంది పట్టుబడ్డారు. ఇక్కడ కూడా 224 మంది బైక్ రైడర్లే ఉన్నారు. గత వారం (ఫిబ్రవరి 23–28) కోర్టుల్లో హాజరుపరిచిన వారిలో 13 మందికి జైలు శిక్ష పడగా, 5 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ శిక్ష విధించారు. మిగిలిన 200 మందికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టోలరెన్స్ ఉంటుందని జాయింట్ సీపీ స్పష్టం చేశారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే.. కొత్త చట్టం ప్రకారం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 కింద పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని సైబరాబాద్ పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఆ 5 గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయండి

**చంద్రబాబుకు సీపీఐ నారాయణ విజ్ఞప్తి**
**ఈ ప్రతిపాదనకు చంద్రబాబు మానవత్వంతో అంగీకరించాలి**
**భద్రాద్రి ఆలయానికి కనీస సౌకర్యాలు లేవని వ్యాఖ్య**
**సామరస్యంగా సమస్యను ముగించాలని సూచన**





**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

భద్రాచలం సమీపంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలనే ప్రతి పాదనకు సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ మద్దతు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి, సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో నారాయణ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం చంద్రబాబును కలిసి ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని కోరారని, ఈ ప్రతిపాదన సమంజసంగా ఉందని నారాయణ అన్నారు. "భద్రాద్రి చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇవ్వడం ద్వారా మంచి పని చేసినట్టు అవుతుంది. ఈ ప్రతిపాదన న్యాయంగా ఉందని భావిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం దేవాలయం చాలా పెద్దదని, కానీ ఆలయంలోని చెత్తను పడేయడానికి కూడా స్థలం లేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామివారి విహార యాత్రకు కూడా వీలు లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ఈ ఐదు గ్రామాల విషయంలో పట్టుదలకు పోకుండా, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని నారాయణ సూచించారు.

## మార్చి 3న చంద్రగ్రహణం..

**భక్తులకు టీటీడీ అలర్ట్**
**మార్చి 1, 2 తేదీల్లో స్లాట్ సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నామన్న టీటీడీ**
**వీఐపీ బ్రేక్, ఆర్జిత సేవలు సహా అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్లు వెల్లడి**
**మార్చి 3న రాత్రి 8:30 నుంచి తిరిగి దర్శనాలు ప్రారంభమవుతాయన్న టీటీడీ**



**తిరుమల, జై భీమ్ న్యూస్**

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. మార్చి 3వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున, రెండు రోజుల పాటు స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రకారం, మార్చి 1, 2 తేదీల్లో తిరుపతిలోని కౌంటర్లలో ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేయబడవు. టీటీడీ తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 3వ తేదీన మధ్యాహ్నం 3:20 గంటల నుంచి సాయంత్రం 6:47 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఆగమశాస్త్ర నియమాల అనుసరించి, గ్రహణ సమయంలో ఆలయాన్ని మూసివేయనున్నారు. ఈ క్రమంలో మార్చి 3న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంటాయి. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తర్వాత రాత్రి 7:30 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం కారణంగా మార్చి 3న శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం వంటివాటిని టీటీడీ రద్దు చేసింది. వీటితో పాటు వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. భక్తులను రాత్రి 8:30 గంటల నుంచి సర్వదర్శనానికి అనుమతిస్తారు. అయితే, మార్చి 4వ తేదీ దర్శనానికి సంబంధించిన ఎస్ఎస్‌డీ టోకెన్లను యథావిధిగా మార్చి 3న జారీ చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## ఖమేనీ హత్య... హైదరాబాదులో నల్ల దుస్తులు ధరించి రోడ్డెక్కిన షియా ముస్లింలు

**ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యపై హైదరాబాద్‌లో నిరసనలు**
**అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ భారీ ర్యాలీ**
**ఖమేనీ మృతికి సంతాపంగా ఇరాన్ కాన్సులేట్ వద్ద జెండా అవనతం**
**ముందస్తు జాగ్రత్తగా పాతబస్తీలో పోలీసుల భారీ బందోబస్తు**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంపై హైదరాబాద్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం పాతబస్తీలోని షియా ముస్లింలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఖమేనీ మరణవార్త ధృవీకరణ కావడంతో పాతబస్తీలోని షియా ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పురానీ హవేలీ, నూర్ ఖాన్ బజార్, దారుల్షా తదితర ప్రాంతాల్లో నల్ల దుస్తులు ధరించి, చేతిలో ఖమేనీ ఫొటోలు పట్టుకుని ర్యాలీలు నిర్వహించారు. తంజీమ్–ఎ–జాఫరీ సంస్థ పిలుపు మేరకు పురానీ హవేలీలోని మజార్–ఎ–ఇబ్నే–ఖతూన్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పలువురు కంటతడి పెడుతూ నినాదాలు చేశారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడినందుకే ఖమేనీని పొట్టనబెట్టుకున్నారని, అగ్రరాజ్యాలకు తలొగ్గని నేతగా ఆయన నిలిచారని షియా మత పెద్దలు కొనియాడారు. ముస్లింల మధ్య ఐక్యత లేకపోవడమే ఈ విషాదానికి దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఖమేనీ మృతికి సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం వద్ద ఆ దేశ జాతీయ జెండాను అవనతం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పాతబస్తీలో ముందు జాగ్రత్తగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, శనివారం ఉదయం టెహ్రాన్‌లో తన నివాసంలోని కార్యాలయంలో ఉండగా అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనవడు కూడా మృతి చెందారని ఇరాన్ మీడియా వెల్లడించింది.

## దుబాయ్‌పై క్షిపణి దాడులు

**వీడియో పంచుకున్న మంచు విష్ణు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

టాలీవుడ్ ప్రముఖ నటుడు, మా అధ్యక్షుడు మంచు విష్ణుకు దుబాయ్‌లో భయానక అనుభవం ఎదురైంది. ప్రస్తుతం తన కుటుంబాన్ని కలిసేందుకు దుబాయ్ వెళ్లిన ఆయన, అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం చూసి ఆందోళనకు గురయ్యారు. ఆకాశంలో క్షిపణులు వెళుతుండటం, వాటిని అడ్డుకుంటున్న దృశ్యాలు తన కంటపడ్డాయని విష్ణు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ముఖ్యంగా క్షిపణులను అడ్డుకుంటున్న సమయంలో వచ్చిన భారీ శబ్దాలకు తాము బస చేసిన ఇల్లు దద్దరిల్లిపోయిందని విష్ణు పేర్కొన్నారు. ఈ శబ్దాలకు తన చిన్న కూతురు ఐరా తీవ్రంగా భయపడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ చిన్నారి కూడా ఇలాంటి యుద్ధ వాతావరణంలో, బాంబుల శబ్దాల మధ్య పెరగకూడదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా పిల్లలకు ప్రశాంతమైన వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు. అయితే, పౌరుల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యూఏఈ రక్షణ దళాలకు మంచు విష్ణు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వల్లే తాము క్షేమంగా ఉన్నామని చెప్పారు. జీవితం ఎంత చిన్నదో, ఎంత సున్నితమైనదో ఇలాంటి ఘటనలు గుర్తుచేస్తాయని ఎమోషనల్ అయ్యారు. అందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ, శాంతి నెలకొనాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. చివరగా 'హర హర మహాదేవ్' అంటూ తన సందేశాన్ని ముగించారు. ప్రస్తుతం మంచు విష్ణు చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE




## జయకృష్ణ ఘట్టమనేని 'శ్రీనివాస మంగాపురం' చిత్రంలో మోహన్ బాబు...

**పవర్ ఫుల్ లుక్ ఇదిగో!**
**శ్రీనివాస మంగాపురం మూవీలో మోహన్ బాబు కీలక పాత్ర**
**వెంకటప్పయ నాయుడిగా కనిపించనున్న కలెక్షన్ కింగ్**
**ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్న మహేశ్ మేనల్లుడు జైకృష్ణ**
**ఘట్టమనేని కుటుంబంతో నిర్మాత అశ్వనీదత్ అనుబంధం కంటిన్యూ**
**గ్రామీణ నేపథ్యంలో ఇంటెన్స్ లవ్ స్టోరీగా రానున్న చిత్రం**

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు అన్న రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని ఆరంగేట్ర చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక భారీ అప్ డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్రబృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో మోహన్ బాబు 'వెంకటప్పయ నాయుడు' అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. వైజయంతీ మూవీస్ సోషల్ మీడియా వేదికగా మోహన్ బాబు ఫస్ట్ లుక్ ను పంచుకుంటూ.. "లెజెండరీ యాక్టర్ మోహన్ బాబు గారిని వెంకటప్పయ నాయుడిగా పరిచయం చేస్తున్నాం. గంభీరత్వం, పౌరుషం కలగలిసిన ఈ పాత్రలో ఆయన నటన అద్భుతంగా ఉండబోతోంది" అని పేర్కొంది. చందమామ కథలు పిక్చర్స్ బ్యానర్ పై పి.కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ సమర్పిస్తున్నారు. జయకృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో వెండితెరకు పరిచయం అవుతున్నారు. గతంలో కృష్ణతో 'అగ్నిపర్వతం', మహేశ్ బాబుతో 'రాజకుమారుడు' వంటి బ్లాక్ బస్టర్లను అందించిన అశ్వనీదత్.. ఇప్పుడు మూడో తరం హీరో జయకృష్ణను లాంచ్ చేస్తుండటం విశేషం. ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగులో ఆమెకు ఇదే తొలి చిత్రం. గ్రామీణ నేపథ్యంలో, వాస్తవికతకు దగ్గరగా ఉండే ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఈ చిత్రం రూపొందుతోంది. జయకృష్ణ తన డెబ్యూ కోసం నటన, డ్యాన్స్, ఫైట్స్ లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారని సమాచారం. జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



## నాగర్‌కర్నూల్‌కు విజయ్, రష్మిక.. సత్యనారాయణ స్వామి వ్రతం

టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం తర్వాత తొలిసారిగా విజయ్ తండ్రి స్వగ్రామానికి వెళ్లనున్నారు. నూతన దంపతులుగా వారు మార్చి 2వ తేదీ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూరు మండలం, తుమ్మనపేట గ్రామాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వివాహానంతర సంప్రదాయాల్లో భాగంగా ఈ కొత్త జంట తమ పూర్వీకుల గ్రామంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్థుల కోసం ప్రత్యేకంగా విందును ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ వేడుక కోసం ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో విజయ్, రష్మికల వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. తెలుగు, కొడవ సంప్రదాయాల ప్రకారం వీరి పెళ్లి వేడుకలు జరిగాయి. వివాహం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ఈ జంట, ఇప్పుడు తమ స్వగ్రామంలో పూజలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. గ్రామంలో కార్యక్రమాలు ముగిసిన తర్వాత, మార్చి 4న హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ మిత్రులు, ఇతర ప్రముఖుల కోసం విజయ్-రష్మిక దంపతులు ఓ భారీ విందును (రిసెప్షన్) ఇవ్వనున్నారు.





# నూతన దంపతులకు కానుక

**'రణబాలి'లోని 'ఎందయ్య సామి' పాట విడుదల**
**విజయ్ దేవరకొండ, రష్మికలకు 'రణబాలి' చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్**
**సినిమా నుంచి 'ఎందయ్య సామి' రొమాంటిక్ మెలోడీ విడుదల**
**అజయ్-అతుల్ సంగీతం..**
**ఐదు భాషల్లో వచ్చిన పాట**
**సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల**

టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలకు వారి కొత్త సినిమా టీమ్ నుంచి ఓ స్పెషల్ సర్‌ప్రైజ్ అందింది. ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంటకు కానుకగా, వారు నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి ఓ రొమాంటిక్ మెలోడీ సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. "ఎందయ్య సామి" అంటూ సాగే ఈ పాటను శనివారం రిలీజ్ చేశారు. రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇందులో విజయ్ 'రణబాలి' అనే పవర్‌ఫుల్ పాత్రలో, రష్మిక 'జయమ్మ'గా కనిపించనున్నారు. తాజాగా విడుదలైన "ఎందయ్య సామి" పాటకు ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ స్వరాలు సమకూర్చారు. ఈ పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా పండిందని, వారిద్దరినీ చూస్తుంటే 'గీత గోవిందం' రోజులు గుర్తుకొస్తున్నాయని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ మెలోడీని తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో విడుదల చేశారు. ఇదిలా ఉంటే, ఈ సినిమాలో 'ది మమ్మీ' ఫేమ్, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ ఒక కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.